ప్రజాశక్తి

శుక్రవారం 30 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి

విశాల ఐక్యపోరాటాలు

- జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలి
- సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్
- భీమవరంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లాలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో విశాల ఐక్య పోరాటాలు నిర్మించాలని సిఐటియు జిల్లా 12వ మహాసభలలో తీర్మానించినట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. ఈ నెల 27, 28 తేదిలలో చీమకుర్తిలో జరిగిన మహాసభలో 29 తీర్మానాలు చేసి వాటి సాధన కోసం భవిష్యత్తులో నిర్మించాల్సిన ఉద్యమాలపై చర్చించి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. గురువారం ▶ 2లో

మాట్లాడుతున్న బాబురెడ్డి

ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన

బకాయిలు వెంటనే చెల్లించాలి

▶ 8లో

ఆకాశం నుంచి హైవేపైకొచ్చి..

- జాతీయరహదారి రన్‌వేపై ఎయిర్‌క్రాఫ్ట్ ట్రయల్‌రన్ విజయవంతం
- దక్షిణ భారతంలోనే హైవేపై నిర్మాణం పూర్తి చేసుకున్న మొదటి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ
- చక్కర్లు కొట్టిన ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు

కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి వకుల్‌జిందాల్‌కు జ్ఞాపికలు అందజేస్తున్న గ్రూప్ కెప్టెన్ ఆర్‌ఎస్.చౌదరి

ప్రజాశక్తి-మేదరమెట్ల, బాపట్ల జిల్లా

జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై నిర్వహించిన ట్రయల్ రన్ పూర్తిస్థాయిలో విజయవంతమైందని ఎయిర్‌ఫోర్స్ కమాండర్, గ్రూప్ కెప్టెన్ ఆర్‌ఎస్ చౌదరి ప్రకటించారు. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పిచ్చుకలగుడిపాడు-రేణంగివరం గ్రామాల వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై 4.1 కిలోమీటర్ల పొడవున, 33 మీటర్ల వెడల్పుతో కాంక్రీట్ ఎయిర్‌స్ట్రిప్‌ను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మించింది. నిర్మాణ పనులు ముగింపు దశకు చేరడంతో భారత వాయు

చక్కర్లు కొడుతున్న విమానం

సేన అధికారులు 4 ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, ఒక ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో గురువారం ట్రైల్ రన్ నిర్వహించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన రాడార్ల ద్వారా వచ్చే సంకేతాల ఆధారంగా ఈఎల్‌ఎఫ్ నుంచి కార్యకలాపాల సాధ్యాసాధ్యాలను తనిఖీ చేస్తూ సదరన్ ఎయిర్ కమాండ్ నుండి ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకుంటూ ఐఏఎఫ్ విమానం స్ట్రిప్‌పై ఓవర్‌షూట్‌లను వాయుసేన అధికారులు, సైనికులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ▶ 2లో

పింఛనుదారుల్లో కలవరం

- ఇచ్చేటప్పుడు నిబంధనలు ఏవీ?...
- కోత పెట్టేందుకు కొత్త షరతులతో నోటీసులు..
- కాపాడుకునేందుకు నానా తంటాలు..
- నేతలకూ తలనొప్పే

అర్హుల పింఛన్లు తొలగించవద్దని హనుమంతునిపాడులోని సచివాలయంలో అర్జీ ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలులోని గోపాల్‌నగర్‌లో ఓ ఒంటరి మహిళ సాయిబాబా గుడి సమీపంలోని ఓ బేకరిలో పనిచేస్తోంది. ఆమె అక్కడ వచ్చే రోజువారీ వేతనంతోనే జీవనం సాగిస్తోంది. ఆమెకు కేవలం పది గదుల స్థలంలో ఇల్లు ఉంది. ఇప్పుడు పింఛను పోతుందని నోటీసు ఇచ్చారు. ఆ ఇల్లు తప్ప తనకే ఆధారం లేదయ్యా అంటూ ఆమె వాపోతున్నారు. నిబంధనలే ఆమె పాలిట శాపాలుగా మారాయి.

- ఒంగోలు, మంగమూరు రోడ్డులోని ఓ వ్యక్తికి 12 గదుల స్థలంలో ఇల్లు ఉంది. పైన రెండో అంతస్థు కూడా ఉంది. అప్పట్లో ఏ నిబంధనలు లేనందున పింఛను వచ్చింది. ఇప్పుడు కొత్తగా 750 చదరపు అడుగులు మించి ఇల్లు ఉండరాదనే నిబంధన ఆయనకు పించనుపోవడానికి కారణమైంది. ఈయనకూ నోటీసు ఇచ్చారు. అందరిలాగే తనకూ 12 గదులే కదా? అంటూ ఆయన సచివాలయం చుట్టూ తిరుగుతున్నాడు. పింఛను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

- గ్రామీణ ప్రాంతాల్లోకి వస్తే పొలం ఎక్కువ ఉంటే నోటీసు ఇచ్చారు. పొలం ఉన్నందున పింఛను పోతుందని స్పష్టం చేశారు.

ఇప్పటికే 8 వేల మందికిపైగా కొత్తగా తెరపైకి తెచ్చిన కారణాలతో పింఛను పోతుందని నోటీసులు ఇచ్చారు. 750 అచరపు అడుగుల స్థలంలో ఇల్లు ఉన్నా.. 300 యూనిట్లకు పైన కరెంటు బిల్లు ఉన్నా నోటీసులు పంపారు. దీంతో అందరిలోనూ కలవరం మొదలైంది. పింఛన్లను కాపాడుకునేందుకు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎమ్మెల్యేలకూ ఈ సెగ తగిలింది. నిబంధనలు మార్చాలనే ఆలోచన ఉందని బాధితులకు చెబుతున్నారు. సిఎం జగన్ కూడా వెనక్కు తగ్గుతారనే భావనలో ఉన్నారు. ఇప్పుడున్న నిబంధనలు అమలు చేస్తే చాలా మందికి పింఛన్లు మాత్రమే కాకుండా రానున్న కాలంలో అన్ని రకాలుగా సంక్షేమపథకాలు కూడా చేజారిపోవడం ఖాయం.

వాస్తవానికి నవరత్నాలు అమలు చేసేటప్పుడు ఇటువంటి నిబంధనలు లేవు. ఎంపిక చేసేటప్పుడు కూడా పెద్దగా ఏమీ కనిపించలేదు. ఎన్నికల్లో హామీలు ఇచ్చినపుడు ఎలాంటి షరతులు పెట్టనందున ▶ 2లో

అండగా ఉంటాం..

- మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు
- ఒక్కో కుటుంబానికి మొత్తం రూ.25 లక్షల సాయం
- టిడిపి తరపున రూ.15 లక్షలు..

మృతుల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో చోటుచేసుకున్న సంఘటనలో మృతిచెందిన కుటుంబ సభ్యులకు టిడిపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, టిడిపి ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షలు సాయం ప్రకటించారు. గురువారం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మృతిచెందిన 8 కుటుంబాలను నేరుగా వెళ్లి పరామర్శించారు. బుధవారం రాత్రి మృతిచెందిన కుటుంబాలకు టిడిపి తరపున రూ.10 లక్షలు పరిహారం ప్రకటించారు. గురువారం ఉదయం మరో రూ.5 లక్షలు పెంచి ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షలు పరిహారం ప్రకటించారు. ఆయన బసచేసిన కల్యాణ మండపం నుంచి వోగూరు, కందుకూరు, ఉలవపాడు, తదితర గ్రామాల్లో మృతిచెందిన 8కుటుంబాలకు చంద్రబాబు వారి ఇళ్లకు వెళ్లారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లలను చదివించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. వోగూరు గ్రామానికి చెందిన ఆయన గడ్డం మధు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.15లక్షల చెక్కును అందజేశారు. అటుతర్వాత వరుసగా ఉదయం నుంచి సాయంత్రం వరకూ ▶ 2లో

పింఛనుదారుల్లో కలవరం

(మొదటిపేజీ తరువాయి)

జనంలో వ్యతిరేకత వస్తుందనే ఆలోచనతో అందరికీ ఇచ్చేశారు. కొందరు అనర్హులు కూడా జాబితాల్లోకి ఎక్కారు. పొలం ఉన్న రైతులకూ అన్నీ ఇచ్చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చినందున ఏ నష్టం లేదు. వీరిలో ఎవరికీ పెద్దగా ఆస్తులు లేవు. పొలాల్లేవు.. సొంత ఇల్లు లేనోళ్లే వేలాది మంది ఉన్నారు. ఇక అర్హులందరికీ నవరత్నాల అమలు ప్రశ్నార్థకమైంది. ఇటీవలే అమ్మఒడి కొందరికి చేజారింది. ఇప్పుడు పింఛన్లపై గురిపెట్టారు. జనవరి నుంచి పెరుగుతోంది. దీంతో సంఖ్య తగ్గిస్తే రాష్ట్రంపై ఆర్థికభారం తగ్గుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకు అధికారులు కొన్ని మార్గ దర్శకాలను కొత్తగా తెరపైకి తెచ్చారు. నోటీసులు ఇచ్చారు. ప్రస్తుతానికి పింఛన్లు పోతాయనే ప్రచారం తారాస్థాయికి చేరింది. ఈ నిబంధనలు ఇచ్చేటప్పుడు పెడితే సమస్య ఉండేది కాదు. అప్పుడే అవకాశం ఉంటే వచ్చేది. లేకుంటే ఆశలు వదులుకునేవాళ్లు. ఇప్పుడు మూడేళ్లుగా ఇస్తున్న వారికి హఠాత్తుగా పోతే నిజంగా ఎవరికైనా ఆందోళన, బాధ ఉంటాయి. ఈ నిబంధనలతో పింఛన్లతో పాటు ఇతర పథకాలు పోతే ఎన్నికల్లో నష్టం జరుగుతుందనే ఆందోళన పాలకపక్ష నేతల్లోనూ ఉంది. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు గడపగడపకూ వెళ్లినప్పుడు లబ్ధిదారులు, బాధితుల నుంచి వినతులు ఇవే ఎక్కువగా ఉంటున్నాయి. నేతలకు ఇవి సవాలుగా మారాయి. నిబంధనలతో కోతలు పెడతారా? పునరాలోచించి యధాతథంగా కొనసాగిస్తారా?అనేది చూడాలి.

కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి విశాల ఐక్యపోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)

యూనియన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నూతన జిల్లా కమిటీ నాయకులతో కలిసి రమేష్ మాట్లాడారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విస్తారంగా ప్రకృతి వనరులు, గనులు, మానవ వనరులు ఉన్నా ప్రభుత్వం ఉపాధి కృలనకు అవసరమైన చర్యలు చేపట్టనందున ఉపాధి కోసం వలసలు పోయే దుస్థితి ఉందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గ్రానైట్ క్వారీలలో, ఫ్యాక్టరీలలో నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితులను మార్పు చేసి ప్రతినెలా కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. ఒంగోలులో సెంట్రల్ లేబర్ ఎన్‌ఫోర్సుమెంట్, మైనింగ్ సేఫ్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో లక్షలాది మందికి పైగా అసంఘటిత రంగ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇసుక, ఇనుము, సిమెంటు ధరల పెరుగుదల కారణంగా భవన నిర్మాణ రంగం తీవ్రంగా దెబ్బతిని కార్మికులు ఉపాధి అవకాశాల మీద ప్రభావం కనబడుతోందన్నారు. సిఐటియు రాష్ట్ర మహా సభలు జనవరి 2, 3, 4 తేదీలలో భీమవరంలో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని కోరారు. మహాసభలు జయప్రదం కోరుతూ రాష్ట్ర జాతాలు శుక్రవారం జిల్లాలో ఉదయం 10 గంటలకు శింగరాయకొండ, మధ్యాహ్నం 1 గంటలకు ఒంగోలు, సాయంత్రం ఆరు గంటలకు మార్కాపురంలో ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా నాయకురాలు పి కల్పన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని కోరారు. శ్రామిక మహిళల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ప్రతినెలా ఒకటో తేదిన జీతాలు ఇవ్వలేని దుర్మార్గ పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. కార్మికులంతా ఒక వర్గమని గుర్తు చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో విశాల కార్మిక ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. సమావేశంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను

సద్వినియోగం చేసుకోవాలి : బూచేపల్లి

ప్రజాశక్తి- చీమకుర్తి

ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల పరిధిలోని యర్రగుడిపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి బూచేపల్లి వెంకాయమ్మ గడప గడపకూ తిరిగారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకాయమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి



గడపగడపకూలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

మృతుల కుటుంబాల వద్దకెళ్లి పరామర్శించారు. పరిహారం ప్రకటించిన వారిలో టిడిపి రూ.15 లక్షలు, ఇంటూరు నాగేశ్వరరావు లక్ష రూపాయలు, ఇంటూరు రాజేష్ లక్ష రూపాయలు, ఎస్ లోహిత లక్ష రూపాయలు, బేబి నాయన రూ.50 వేలు, కేతినేని చిన్నా రూ.50 వేలు, కంచర్ల సుధాకర్ రూ.2 లక్షలు, కంచర్ల శ్రీకాంత్ రూ.లక్ష, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ రూ.50 వేలు, కందుకూరు మాజీ ఎంఎల్ఎ పోతుల రామారావు రూ.50 వేలు, పి.సుధాకర్ రూ.50 వేలు, రాము రూ.50 వేలు ఒక్కో కుటుంబానికి ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీ మృతుల ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ప్రకటించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున మృతుల ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ప్రకటించారు. చంద్రబాబు నాయుడు వెంట టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఉన్నారు.

సచివాలయంలో ఆర్‌డిఒ తనిఖీ

భట్టిప్రోలు : మండలంలోని ఓలేరు గ్రామ సచివాలయాన్ని రేపల్లె ఆర్‌డిఒ పార్థసారధి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సేవలను అందుబాటులో ఉంచేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రావణ్ కుమార్,ఆర్ఐ శివరామకష్ణ, కార్యదర్శి శ్రీదేవి,గ్రామ సర్పంచి మేరుగు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకాశం నుంచి హైవేపైకొచ్చి..

(మొదటిపేజీ తరువాయి)

ట్రయల్ రన్ దిగ్విజయంగా చేపట్టారు. ఐదడుగుల ఎత్తులో ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు చక్కర్లు కొట్టడం, సురక్షితంగా గమ్యస్థానానికి చేరడంతో వాయుసేన అధికారుల ప్రయత్నం విజయవంతమైంది. ఈ దశ్యాలను తిలకించేందుకు గ్రామ ప్రజలు ఎంతగానో ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై భారీ వాహనాలను మాత్రమే నిలిపివేసి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మిగిలిన వాటిని ప్రత్యామ్నాయ మార్గాలలో పంపించారు. అత్యవసర పరిస్థితులలో ఎయిర్ క్రాఫ్ట్ లు జాతీయ రహదారిపై నిలిపేందుకు ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ సిద్ధంగా ఉందని గ్రూప్ కెప్టెన్ ఆర్ఎస్ చౌదరి ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఈఎల్ఎఫ్ ల్యాండింగ్‌ను సులభతరం చేయడానికి పూర్తిగా సిద్ధంగా లేదన్నారు. సాధ్యాసాధ్యాలను ఐఎఎఫ్ నిర్ధారించిన తర్వాత ఈఎల్ఎఫ్ పూర్తిగా సిద్ధమైతే విమానాల ల్యాండింగ్ కోసం ప్రక్రియ చేపడతామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు ఇఎల్ఎఫ్ లు నేషనల్ హైవే - 16 పై పూర్తవుతున్నాయన్నారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి సమీపంలో రూపొదిద్దుకున్న ఈఈఎల్ఎఫ్ దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా పనిచేయనుందని ప్రకటించారు. బాపట్ల-నెల్లూరు జిల్లాల మధ్య రెండు ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీలు తయారవుతున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఏపీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఒడిశా, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలలో ఈఎల్ఎఫ్ ఎయిర్‌స్ట్రిప్‌లను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. అలాంటి రెండు ఎయిర్‌స్ట్రిప్‌లు ఇప్పటికే యుపి మరియు రాజస్థాన్‌లలో పనిచేస్తున్నాయన్నారు.

సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఈఎల్ఎఫ్ నుంచి సమీప ఐఎఎఫ్ వైమానిక స్థావరం కోసం అవసరమైనప్పుడు జిల్లా పరిపాలన, రాష్ట్ర పోలీసులతో సమన్వయం చేసుకుని ఎయిర్ స్ట్రిప్ ప్రక్రియ చేయడానికి వీలు కలుగుతుందని గ్రూప్ కెప్టెన్ చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో హైవే స్ట్రెచ్‌లు బ్లాక్ చేయాల్సి ఉంటుందని, జాతీయ రహదారుల అధికారుల సహకారంతో విమానాల ల్యాండింగ్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం, ప్రకతి వైపరీత్యాల సమయంలో రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్‌ల కోసం ఎయిర్‌స్ట్రిప్‌లను ఉపయోగించవచ్చన్నారు. రోడ్డు లేదా రైలు మార్గాల్లో అంతరాయం ఏర్పడినప్పుడు విమానాలను నడపడానికి, అత్యవసర సమయంలో మనుషులు, సామగ్రిని తరలించడానికి వివిధ రాష్ట్రాల్లోని జాతీయ రహదారులపై ఎయిర్‌స్ట్రిప్‌లను అభివద్ధి చేయాలని 2018లో కేంద్రం నిర్ణయించిందన్నారు.

బాపట్ల జిల్లా పరిధిలోని జాతీయరహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై ఎయిర్ క్రాఫ్ట్ దిగడానికి సిద్ధమని జిల్లా కలెక్టర్ కె విజయ కష్ణన్ వెల్లడించారు. ఎమర్జెన్సీ ల్యాడింగ్ భవిష్యత్తులో ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. రానున్న 2023 సంవత్సరంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారితో ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. భవిష్యత్తులో అత్యవసర సమయాలలో విమానయాన సేవలు అందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. వాయుసేన అధికారులు నిర్వహించిన ట్రైల్ రన్ లో ఎలాంటి లోపాలు తలెత్తలేదని స్పష్టం చేశారు. తొలిసారిగా నాలుగు ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ లు, ఒకటి ట్రాన్స్ పోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ లు రహదారిపై దిగడానికి సాధ్యాసాధ్యాలను వాయుసేన అధికారులు పరిశీలించారన్నారు. రాడార్ సహాయంతో అన్నిటిని పరిశీలించగా విమానాలు దిగడానికి అన్ని విధాలుగా సిద్ధమని, ట్రైన్ రన్ దిగ్విజయంగా పూర్తి చేసినట్లు వివరించారు. దేశంలోని 20 ప్రాంతాలలో జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీలను కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుండగా ఇప్పటికీ రెండు ప్రారంభం కాగా మూడవది బాపట్ల జిల్లాలోనే పూర్తయిందన్నారు. భవిష్యత్తులో అత్యవసర పరిస్థితి మేరకు జాతీయ రహదారుల అధారిటీ, కేంద్ర ప్రభుత్వం, వాయిసేన సంయుక్తంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో బాపట్ల జిల్లా మొదటిగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీగా ప్రారంభం కానుందని చెప్పారు. అరుదైన అవకాశం బాపట్ల జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా సమర్థంగా ట్రైన్ రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వాయుసేన అధికారి వి.ఎం.రెడ్డి, ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు,చీరాల ఆర్‌డివో సరోజిని, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, సాదినేని మస్తాన్‌రావు, జాతీయ రహదారుల పీడీ గోవర్ధన్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వాయుసేన అధికారులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి

చీరాల : కందుకూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది మృతి చెందటం బాధాకరమని ప్రజా సంఘాల నాయకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మతుల కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి చేతులు దులుపుకోవడం తగదన్నారు. మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల ఆర్థిక సాయాన్ని అందించాలని బలహీన వర్గాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోశాల ఆశీర్వాదం, ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు ఎన్.మోహన్ కుమార్ ధర్మ, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు లక్ష్మీనరసయ్య, దళిత బహుజన పార్టీ అధ్యక్షుడు షేక్ జిలాని ప్రకటనలో కోరారు.

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P No.75/2022

సిద్ధా ప్రకాష్‌రెడ్డి .....పిటిషనర్

అండ్

సిద్ధా మౌనిక రెడ్డి వగైరాలు .... రెస్పాండెంట్‌టు

ఒకటవ రెస్పాండెంట్

సిద్దు మౌనిక రెడ్డి భర్త ప్రకాష్ రెడ్డి

డోర్ నెంబర్ 7 /364 రెడ్డి నగర్

చీమకుర్తి గ్రామం మరియు

మండలం ప్రకాశం జిల్లా

ఈ నెంబర్ గల కేసులో పిటిషనర్ రెస్పాండెంట్స్ పై ఓపి దాఖలు చేయగా కోర్టు వారి 1 వ రెస్పాండెంట్ కు పిటిషన్ తాలూకు నోటీసు లు తిసుకొనందున పేపర్ పబ్లికేషన్ కు ఆర్డర్ వేసినారు కావున తేది 03-01-2023 నకు వాయిదా వేశారు కావున ఆరోజు నా ఉదయం 10 గంటల 30 నిమిషాలకి పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది

వాయిదా తేది 03.01.2023

// కోర్టు వారి అనుమతి మేరకు //

ఇట్లు

పైనిడి సుబ్బారావు

పిటిషనర్ తరపు న్యాయవాది

ఒంగోలు

మహా రాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 161/2014

నరహరి సుబ్బాయమ్మ మరియు ఇద్దరు ...వాది

Vs

నరహరి హరిబాబు మరియు 16 Others

.....ప్రతివాదులు

6వ ప్రతి వాది : నరహరి రవిబాబు

S/o late వెంకయ్య

లెక్చరర్,S.S.N College, ఒంగోలు.

15వ ప్రతివాది : నరాల శెట్టి దుర్గా

D/o late రామకోటేశ్వరరావు, ఒంగోలు

16వ ప్రతివాది : నరాల శెట్టి వేణుగోపాలరావు

S/o వెంకయ్య, Drill Master, గవర్నమెంట్ హై స్కూల్, కందుకూరు, ప్రకాశం జిల్లా.

పై నెంబరులో వాది అయిన నరహరి సుబ్బాయమ్మ గారు పైన తెలిపిన ప్రతి వాదుల పై పార్టీషను దావా దాఖలు చేసి యున్నారు. దావా నోటీసులు మరియు I.A.నోటీసులు పైన పేర్కొన్న ప్రతివాదులైన వారికి శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఆర్డర్ వేసి యున్నారు గానా ది. 30 - 12-2022 తేదీ ఉదయం 10-00 గంటలకు మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేని యడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

ఎంవి చలపతిరావు

అడ్వకేట్

పాపరాజు తోట,చీరాల (523155).

సెల్ నెంబర్ : 9985854833

వ్యవసాయ కూలీలకు అస్వస్థత

ప్రజాశక్తి-పర్చూరు

మొక్కజొన్న పైరులో తెగుళ్ల నివారణ కోసం గుళికలు చల్లేందుకు వెళ్లిన వ్యవసాయ కూలీలు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మండల పరిధిలోని చిననందిపాడు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... చిలకలూరిపేట మండలం దండముడి గ్రామానికి చెందిన 17 మంది వ్యవసాయ కూలీలు మొక్కజొన్న పంటలో గుళికలు చల్లేందుకు చిననందిపాడుకు వచ్చారు. పొలంలో గుళికలు చల్లారు. మొక్కజొన్న పైరు ఏపుగా పెరిగి ఉండటంతో గాలి ఆడక గుళికల ప్రభావానికి గురయ్యారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజనం చేశారు. కొద్ది సేపటికే అందరూ అస్వస్థకు గురై చేలోనే వాలిపోయారు. వెంటనే బాధితులను ట్రాక్టర్‌లో పెదనందిపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఎవరూ ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని చెప్పారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలు

చీరాలలో కొండచిలువ కలకలం

ప్రజాశక్తి- చీరాల

చీరాల పట్టణంలోని దండుబాట రోడ్డులోనున్న నరసింహస్వామి గుడి ఎదురు చాకలికుంట వద్ద ఉన్న మురుగు కాలువలో కొండచిలువ ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. గుర్తించారు. దీంతో ఆ ప్రాంతవాసులు భయాందోళనకు గురయ్యారు. అనంతరం పురపాలక సంఘ అధికారులకు సమాచారం అందించారు. వారు అటవీ శాఖ అధికారులు సమాచారం అందించారు. అటవీ శాఖ సిబ్బంది సరికి కొండచిలువ అక్కడి వెళ్లిపోయింది. కొండచిలువ ఎటువైపు వెళ్లిందో తెలియక స్థానికులు భయపడుతున్నారు. అధికారులు కొండచిలువను గుర్తించి తమకు రక్షణ కల్పించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

మురుగు కాలువలో ఉన్న కొండచిలువ

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- కొత్తపట్నం

ట్రక్కుఆటో, బైకు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని చింతల నల్లవాగు వద్ద రహదారిపై గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన కీర్తి గణేష్ (24) మృతిచెందాడు. మృతుడు విద్యుత్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే ఒంగోలు వెళ్లి పనులు ముగించుకొని ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్ద ట్రక్కుఆటో, బైకు ఢీకొన్నాయి. దీంతో గణేష్ అక్కడిక్కడే మృతిచెందాడు.

మృతి చెందిన గణేష్

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో వాలంటరీ వ్యవస్థ కృషి ఏన లేనిదని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మండల పరిధిలోని వాలంటీర్లతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వాలంటీర్లు అందించిన సేవలు అభినంద నీయమని తెలిపారు. గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వాలంటీర్లు, అధికారులు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళడం ద్వారా సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు నిబద్ధతతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహామండలి బోర్డు చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎంవిఎస్. శర్మ, తహశీల్దారు కె.సంధ్యశ్రీ, ఎఒ ఐ. కాశీవిశ్వనాధం, ఎపిఎం బి.శ్రీనివాసరావు, ఎపిఒ వి.సుధారాణి, వైసిపి నాయకులు అందే కృష్ణ, మున్నంగి అరుణ కుమార్, కట్టా జార్జిశ్యాముల్, సర్పంచి కె.రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, సాధు రాఘవ,ఆవుల అశోక్,గవిని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి

5న రాష్ట్రస్థాయి సర్పంచుల సమావేశం

ప్రజాశక్తి బాపట్ల రూరల్

సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 5న తాడేపల్లిలోని సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సమావేశానికి సర్పంచు లందరూ హాజరు కావాలని గుంటూరు ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకపూడి పాపారావు కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో కర్లపాలెం మండలం సర్పంచి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సర్పంచుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సమా వేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల సర్పంచులు హాజరై జయప్రదం చేయాలన్నారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్, రాష్ట్ర మంత్రులను కలిసి సర్పంచుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు టి. కష్ణమోహన్, షేక్ అల్లాభక్షు, సర్పంచుల సంఘం జిల్లా నాయకులు అనిల్ కుమార్, రత్నకుమారి, చీరాల వెంకటలక్ష్మి, ఆనంద్, జాఫర్ ,బుజ్జి బాబు , శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాపారావు

విద్యార్థులు సేవాగుణాన్ని కలిగి ఉండాలి

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులు చిన్నపట్టి నుంచే సేవా గుణాన్ని కలిగి ఉండాలని, తద్వారా సమాజంలో ఇబ్బందులు ఎదు ర్కొంటున్న వారికి చేయూత నందించవచ్చునని పేరాల ఆంధ్రరత్న పురపాలకోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సాల్మన్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల కోసం పాఠశాల విద్యార్థుల సేకరించిన రూ.20,900 నగదును ఆరోను ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ది బ్లైండ్ వారికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు భాగస్వాములవ్వాలన్నారు. అనంతరం అత్యధికంగా ఆర్థిక సాయం అందించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ సమన్వయకర్త పవని భానుచంద్రమూరి, ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్, వై.గాంధీ, మాధవి, సుశీల, బషీర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి- మద్దిపాడు

కిషోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి. మానస తెలిపారు. ఫ్యామిలి పీజిషియన్ కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని వెల్లంపల్లి విలేజ్ క్లినిక్ పరిధిలోని ఎస్‌సికాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. కిషోర బాలికలకు వ్యక్తి గత పరిశుభ్రత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో 104 వాహన డాక్టర్ వీరబాద్రచారి, ఎంపిహెచ్‌ఒలు నాగేశ్వరావు,పద్మావతి, శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మానస

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు, మూడు వేల జరిమనా విధిస్తూ ఒంగోలు రెండవ ఆదనపు న్యాయమూర్తి సోమశేఖర్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... పుల్లలచెరువు గ్రామానికి చెందిన ఓ బాలికకు మానసిక ఎదుగుదల లేదు. ఈ క్రమంలో 05. 03.2022న బాలికను ఇంటి వద్ద ఉంచి కుటుంబ సభ్యులు పనికి వెళ్లారు. పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఆ బాలిక ఏడుస్తూ కనిపించింది. ఏమి జరిగిందని కుటుంబ సభ్యులు అడగగా తనను గురువయ్య రిక్షాలో ఎక్కించుకొని వారికి ఇంటికి తీసుకొని వెళ్లి తనపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపింది. దీంతో తల్లిదండ్రులు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడి ఆరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సోమశేఖర్ నిందితుడు రిక్షా గురవయ్యకు జీవిత ఖైదు, రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూటర్ తరుపున రామేశ్వరరెడ్డి కేసు వాదించారు.

ఉరేసుకొని వెటర్నరీ అసిస్టెంట్ మృతి

ప్రజాశక్తీ - మార్టూరు రూరల్

ఉరివేసుకొని వెటర్నరీ అసిస్టెంట్ మృతి చెందిన ఘటన మార్టూరులో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ రవీంద్రారెడ్డి కథనం ప్రకారం.. మార్టూరు అంబేద్కర్ కాలనీకి చెందిన పల్లపాటి దీనదయాళ్ (24) పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పశువుల అంబులెన్స్‌లో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. గురువారం విధులకు హాజరు కాలేదు. దీంతో అంబులెన్స్ వైద్యాధికారి దీన దయాళ్‌కు ఫోన్ చేశాడు. ఫోన్ ఎంతకీ లిఫ్ట్ చేయలేదు. దీంతో దీనదయాళ్ తండ్రికి సమాచారం అందించారు. పనిమీద బైటకు వెళ్లిన దీనదయాళ్ తల్లిదండ్రులు హుట హుటిన ఇంటికి వచ్చారు. దీనదయాళ్ ఫ్యాన్‌కు ఉరే సుకొని వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సాయంతో కిందకు దించి వైద్యశాలకు తరలించారు. అప్పటికే దీనదయాళ్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సిఐ థెరిసా ఫిరోజ్,ఎస్ఐ రవీంద్రారెడ్డి మతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రానైట్ కార్మికుడు మృతి

ప్రజాశక్తీ - మార్టూరు రూరల్

గ్రానైట్ పరిశ్రమలో పనిచేసే కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటన మార్టూరు సమీపంలోని ఓ గ్రానైట్ పరిశ్రమలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ రవీంద్రారెడ్డి కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన తున్ కిస్కె (24) అనే యువకుడు మార్టూరు–రాజుపాలెం మధ్యలోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ నుంచి బయటకు వెళ్లే వథా నీటి కాలువ దాటే క్రమంలో జారి ప్రక్కనే ఉన్న గ్రానైట్ రాయిపై పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన తోటి కార్మికులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే తున్‌కిస్కె మృతి చెందినట్లుగా నిర్ధారించారు. గుండెపోటు కారణంగా తున్‌కిస్కె మృతిచెందినట్లుగా బావిస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రారెడ్డి తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఒంగోలు మండలం గుడిమెళ్ళపాడు గ్రామంలో పేకాట శిబిరం పై దాడులు నిర్వహించి 8 మంది జూదరులను అదుపులోకి తీసు కున్నట్లు తాలూకా సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ. 69,200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో తాలూకా ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు వైసిపిలో గందరగోళం

- హైదరాబాద్ వెళ్ళిన రామనాథం బాబు
- నిలిచిన గడప గడపకూ కార్యక్రమం
- డోలాయమానంలో ఆమంచి

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఆశించేవారు ముందుగా నియోజకవర్గాల్లో గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి అధినేత సూచించారు. పార్టీ టిక్కెట్‌కు గడపగడపకూ కార్యక్రమాన్ని కొలమానంగా పెట్టారు. ఇప్పటి వరకూ మూడు సార్లు జగన్‌మోహన్ రెడ్డి గడప గడపకూ కార్యక్రమంలో సమీక్షించారు. వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జిగా ఉన్న రామనాథం బాబు మొదటి సమీక్షా సమావేశంలో జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచారు. రెండో సారి సమీక్షలో రాష్టంలో ప్రథమ స్థానం, మూడో సారి సమీక్షలో రాష్టంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. దీంతో పర్చూరు టిక్కెట్ రామనాథం బాబకు ఖాయమని భావించారు. ఈ నేపథ్యంలో వైసిపి పర్చూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న రావి రామనాథం బాబు స్థానంలో చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను నియమిస్తున్నట్లు పార్టీ అధినేత స్పష్టం చేశాడు. ఒకటికి రెండు సార్లు వైసిపి అధినేత జగన్‌మోహన్ రెడ్డి ఇన్‌ఛార్జి మారుస్తున్నట్లు నేరుగా రామనాథం బాబుకే చెప్పారు. దీంతో ఆయన ఈనెల 21 నుంచి గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమాన్ని నిలిపివేసి హైదరాబాద్ వెళ్ళిపోయారు. ఆమంచి నియాకమంగా గురించి పార్టీ

రావి రామనాథం బాబు

ఆమంచి కృష్ణమోహన్

పరంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. పర్చూరు వెళ్ళడం ఇష్టం లేని ఆమంచి కూడా జగన్ చెప్పిన మేరకు తాను పర్చూరు వెళుతున్నట్లు తన అనుచరులతో సమావేశం పెట్టి మరీ చెప్పారు. దీంతో వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న కరణం వెంకటేష్ ఇక్కడ నుంచే ఎన్నికల బరిలో దిగనున్నట్లు స్పష్టమయింది. పర్చూరు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టడంలో ఆమంచి సందిగ్ధంలో ఉన్నటు తెలుస్తుంది. అంతేకాక న్యాయమూర్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆమంచిపై కేసు నమోదైఉంది. విచారణ కోసం సిబిఐ అధికారులు నోటీసులు పంపారు. ఆమంచి వారి ముందు హాజరై వివరణ ఇవ్వాలి. అనంతరం అరెస్టు కావాలి. న్యాయమూర్తులకు సంబంధించిన కేసు కాబట్టి అరెస్టు అయితే బెయిల్ ఎప్పుడు వస్తుందో కూడా తెలియదు. ఇలా జరిగితే పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయి. ఈ అంశాన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు అనుకూలంగా మలచుకుంటాయి.

ఈ నేపథ్యంలో ప్రతిపక్షపార్టీలకు అవకాశం ఇవ్వకుండా పార్టీ నేతల సూచనల మేరకు సిబిఐ అధికారుల ముందు విచారణకు హాజరు కాకుండా ముందస్తు బెయిల్ కోసం ఆమంచి న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఆ ఫైల్ కోర్టు బెంచి ముందుకు నెలలుగా రావడం లేదని తెలుస్తోంది. దీంతో చాలా కాలంగా ఆమంచి బహిరంగ కార్యక్రమాల్లో ఎక్కడా పాల్గొనే వీలు లేక పోయింది. ఈ నెల 21న యడ్లపల్లిలో నిర్వహించిన సిఎం జగన్ సభలో ఆమంచి పాల్గొన్నారు. వైసిపి ఇన్‌ఛార్జిగా ఆమంచి బాధ్యతలు చేపడితే ఆయనతో స్థానిక నాయకులు ఎంతమంది కలసి వస్తారనే విషయంలోనూ పలు సందేహాలు ఉన్నాయి. నియోజక వర్గంలోని జడ్‌పిటిసిలు, ఎంపిపిలు రామనాథం బాబు, మాజీ మంత్రి బాలినేని అనుచరులుగా ఉన్నారు. బాలినేనితో ఆమంచికి సఖ్యత కూడా లేదు. ఇప్పటి వరకూ పర్చూరు ఇన్‌ఛార్జిగా ఉన్న రామనాథం బాబు ఆమంచితో కలిసి పనిచేయాల్సి వస్తుంది. చీరాలలో గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పేందుకే వైసిపి అధినేత పర్చూరు ఇన్‌ఛార్జిగా ఆమంచిని పంపుతున్నారు. అదే విధంగా కాపు సామాజిక వర్గానికి చెందిన నేతను అక్కడి నుంచి ఎన్నికల బరిలో నిలిపే అవకాశం ఉంటుంది. అయితే ఎన్నికల్లో జనసేనకు అండగా ఉండాలని భావిస్తున్న అక్కడి కాపు నేతలు ఆమంచిని పర్చూరుకు రావద్దని చెబుతున్నారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డిని కలిసేందుకు రామనాథం బాబు, ఆమంచికి అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చినట్లు తెలుస్తుంది.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : తహాశీల్దారు

ప్రజాశక్తి-రేపల్లె

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తహాశీల్దారు వీర వసంతరావు తెలిపారు. మండల పరిధిలోని కైతేపల్లి సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో తహాశీల్దారు మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలు ,రైతులు, విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ విజయేంద్ర రావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

బాపట్ల రూరల్ : గ్రామాభివద్ధికి అందరూ సహకరించాలని అప్పికట్ల సర్పంచి రజని రాజేష్ కోరారు. పంచా యతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ అభివద్ధి ప్రణాళికపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ తన హయాంలో చేసిన అభివద్ధి, భవిషత్తులో గ్రామంలో చేపట్టే కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్.అబ్దుల్ ఖాదర్ జిలాని, నాయకుడు రాజేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భావితరాలకు బంగారు భవిష్యత్తు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

భావి తరాలకు బంగారు భవిష్యత్ కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనా రఘుపతి తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో 8వ తరగతి చదువున్న విద్యార్థినులకు గురువారం ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థినులు ట్యాబ్‌లను వినియోగించుకొని సాంకేతిక విద్యలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాజీ, రహదారుల శాఖ డైరెక్టర్ హుస్సేన్, మండల ఉపాధ్యక్షుడు రామరాజు, కపానందం, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పద్మజ, నాయకులు గోవతోటి విజయ్, మండే విజయ్, బడుగు ప్రకాష్, సుబ్బారావు, కోటేశ్వరరావు, శివారెడ్డి, సర్పంచులు గంగరాజు, ఎనికేపల్లి శివకుమారి, ఎంపిటిసి గంగయ్య అరుణకుమారి, చెంచులక్ష్మి, తహాశీల్దారు సుధారాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. **నిజాంపట్నం :** మండల పరిధిలోని అడవులదీవి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8 తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఎంపిపి మోపిదేవి విజయ నిర్మల వెంకట హరినాథ్ బాబు చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, గ్రామ సర్పంచి శొంఠి శ్రీనివాసరావు, వీరంకి ముక్తేశ్వరరావు, పరమేశ్వరావు , సుబ్బారావు , చంద్రశేఖర్ , చల్ల మోహన్, స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్,ఎంపిటిసి నాజర్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కర్లపాలెం :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందేలా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండల పరిధిలోని పెరలి జడ్‌పి పాఠశాలలో

కరప్రాలెంలో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే కోన

నిజాం పట్నంలో ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికంగా అభివద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి ఈ ట్యాబ్‌లు అందజేస్తున్నారని తెలిపారు. విద్యాభివద్ధి కోసం విద్యా దీవెన, విద్యా కానుక, అమ్మఒడి లాంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లెల వెంకటేశ్వర్లు, ఎంపిపి యారం వనజ , జడ్‌పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి , వైసిపి మండల కన్వీనర్ డి.సీతారామిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య, విద్యా కమిటీ చైర్మన్ ధర్మేంద్ర, ఎంపిటిసి అసిఫ్ ఆలీ, సర్పంచులు నాదెండ్ల భాను ప్రసాద్, నాని, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మద్దిపాడు :** మండల పరిధిలోని ఇనమన మెళ్లూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎంపిపి వాకా అరుణాకోటి రెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణిచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థినులు ట్యాబ్‌లను వినియోగించుకొని సాంకేతిక విద్యలో రాణించాలన్నారు. తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వాకా కోటిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె. వెంకటేశ్వర్లు, పేరెంట్ కమిటీ చెర్మన్ బి. చిరంజీవి,పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు వసుంధరాదేవి,పాల్గొన్నారు. **పర్చూరు :** మండల పరిధిలోని ఉప్పుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు జడ్‌పిటిసి కొల్లా గంగాభవాని చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగా భవాని మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ డి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాసరావు, ఎంపిటిసి షేక్ కరిముల్లా, గ్రామ సర్పంచి యర్రాకుల తిరుమలేశ్వరరావు, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఎంపిడిఒ సాంబశివరావు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, ఇఒఆర్‌డి ప్రసాద్ రావు, గ్రామ కార్యదర్శి అట్లా శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సందిపోగు చిరంజీవి, ప్రజాశక్తి విలేకరి ఓర్సు కొండలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ

2023 ప్రజాశక్తి క్యాలెండర్‌ను మంత్రి మేరుగు నాగార్జున గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చుండూరు ఎంపిపి జాలాది రూబేను, సర్పంచి ఉయ్యూరు అప్పిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ గాదె శివరామకష్ణ రెడ్డి, దాట్ల మోహన్ రెడ్డి, జి. సుధీర్, కిరణ్ కుమార్, నవీన్ పాల్గొన్నారు

ప్రజాశక్తి- చుండూరు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కరణం వెంకటేష్‌బాబు

ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎంవిఎస్. శర్మ, ఇఒఆర్‌డి కె.శ్రీనివాసరావు, ఎఒ ఐ.కాశీవిశ్వనాధం, యుడిసి జయరాజ్,సర్పంచి కందేటి రమణ, ఉపసర్పంచి దంతం వెంకటసుబ్బారావు, దేశాయిపేట సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వేటపాలెం

నేడు ఉచిత వైద్యశిబిరం

పంగులూరు : పంగులూరు పంచాయతీ కార్యాలయంలో కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి సౌజన్యంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పి. కాలేషా తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వైద్యశిబిరంలో ఎముకలు, కీళ్లు,నరాలు, గుండె, గ్యాస్ ట్రబుల్, సాధారణ వ్యాధులు, షుగరు, బిపి ,ఇసిజి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, కిమ్స్ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు రైతు సదస్సు

పర్చూరు : గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడి గించేందుకు భూసర్వేతో పాటు ఎదురయ్యే సమస్యలపై శు క్రవారం రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి బండి శంకరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇంకొల్లు రోడ్డులోని కొల్లా వారి కళ్యాణ మండపంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు హాజరు కానున్నట్లు తెలిపారు. రైతులందరూ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని శంకరయ్య కోరారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయం

ప్రజాశక్తి-పొదిలి

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మల్లవరం సర్పంచ్ రెడ్డిబోయిన సుబ్బయ్య తెలిపారు. గురువారం మండలం మల్లవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాడు-నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యాభ్యాసం సాగించాలని కోరారు. మండల వైసిపి కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, స్కూల్ చైర్మన్ శ్రీను, సచివాలయ కన్వీనర్ శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు శీను, వైకాపా నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-పొదిలి

నందిపాలెం గ్రామాభివృద్ధికి మాజీ సర్పంచ్ దోర్నాల వెంకట రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల విద్యాశాఖ అధికారి ఎం.శ్రీనివాసులు అన్నారు. గురువారం గ్రామంలోని వారి స్వగృహం వద్ద వెంకటరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. 20 సంవత్సరాల పాటు ఏకగ్రీవంగా గ్రామాభివృద్ధికి సర్పంచ్‌గా వెంకటరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ముందుగా పలువురు వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి కుటుంబసభ్యుల మృతి చాలా బాధాకరం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కందుకూరులో చంద్రబాబునాయుడు పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకోవడం దురదష్టకరమని, టిడిపి కార్యకర్తల మతి పార్టీకి తీరనిలోటని టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ తెలిపారు. మతుల కుటుంబాలకు అధినేత చంద్రబాబు నాయుడు రూ.15 లక్షలతో పాటు, పార్టీ నేతలు ప్రకటించిన దానితో మొత్తం పరిహారం 25 లక్షలు కార్యకర్తల కుటుంబాలకు అందనున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు అందరూ వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు. మతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

22న టిడ్కో లబ్ధిదారుల రాష్ట్ర సదస్సు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు చొప్పున ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనపరచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్ర సదస్సు జరపాలని నిర్ణయించినట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య తెలిపారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడారు. నరేంద్రమోడీ పాలనలో మైనారిటీలు, దళితులు, గిరిజనులు అభద్రతాభావంతో జీవిస్తున్నారన్నారు. తాము అధికారంలోకొస్తే పేదలందరికీ ఇళ్లస్థలాలు కేటాయించి, ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇస్తామని గత ఎన్నికల సందర్భంగా జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ మూడేళ్లు గడిచినా నెరవేర్చలేదన్నారు. సెంటు స్థలం మాత్రమే కేటాయించి, పైగా ఇళ్లను లబ్ధిదారులే నిర్మించుకోవాలని ఒక్కో ఇంటి నిర్మాణానికి కేవలం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తామని చెబుతున్నారన్నారు. ఒక ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో ముఖ్యమంత్రికి, ఆయన సలహాదారులకు తెలియదా? అని ప్రశ్నించారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనపరచాలనే డిమాండ్‌తో 2023 జనవరి 17 నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జగనన్న ఇళ్ల లబ్దిదారులను కలిసి అర్జీలపై సంతకాలు సేకరించాలన్నారు. ఎపి ప్రత్యేక హెూదా, విభజన చట్ట హామీల అమలు సాధన కోసం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో 2023 జనవరి 20 నుండి ఫిబ్రవరి 4 వరకు జరిగే బస్సుయాత్ర జయప్రదానికి తోడ్పడాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం జనవరి 23, 24 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్లలో, 25న కలెక్టరేట్ల వద్ద దీక్షలు జరిపి, జనవరి 27న విశాఖలో జరిగే కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలపాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, పివిఆర్ చౌదరి పాల్గొన్నారు.

ధైర్యంగా ఉండాలి..

'కందుకూరు' మృతుల కుటుంబాలను పరామర్శించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి-టంగుటూరు

ఊహించని పరిణామంతో కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబసభ్యులు ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కందుకూరు మతుల కుటుంబాలకు సూచించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కందుకూరు పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను సిపిఎం నాయకులు గురువారం సందర్శించి.. నివాళు లర్పించారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం ఆత్మకూరులో దేవినేని రవీంద్రబాబు, వరిగచేను సంఘంలో యాటగిరి విజయ నివాసాలకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్టీ యానాది కుటుంబానికి చెందిన యాటగిరి విజయ కుటుంబసభ్యులు మాట్లాడుతూ తమకు రేషన్‌కార్డులు కూడా లేవని, చదువుకునే స్తోమత లేక తమ తమ్ముడు

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నట్లు సిపిఎం నాయకుల ముందు వాపోయారు. పరామర్శించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, ప్రజాశక్తి నెల్లూరు జిల్లా బాధ్యులు కె.కోటేశ్వరరావు, సీపీఎం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ గౌస్, దేవినేని పూర్ణచంద్రరావు, కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి ఉన్నారు.

పింఛన్లను తొలగించేందుకు వీల్లేదు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-హనుమంతునివాడు

మండల పరిధిలో 23 పంచాయతీల్లో వివిధ కారణాలతో వికలాంగులు, వితంతు, వృద్ధులకు సంబంధించి 135 పెన్షన్లను తొలగిస్తూ లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారని, వాస్తవానికి పెన్షన్లను ఎవరూ తొలగించడానికి వీలులేదని, న్యాయబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కోటగుండ్ల, తురకపల్లి, ముప్పలపాడు, హాజీపురం గ్రామ సచివాలయ పరిధిలో తొలగిస్తున్నటువంటి పెన్షన్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వం వాస్తవ పరిస్థితిని పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే పెన్షన్‌దారులందర్నీ సమీకరించి ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముప్పలపాడు సచివాలయంలో సచివాలయ సిబ్బందికి పెన్షన్ల సమస్యపై అర్జీ ఇచ్చారు.

రెవెన్యూ సిబ్బందిని దుర్భాషలాడిన వారిపై

కఠినచర్యలు తీసుకోవాలని నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

రెవెన్యూ అధికారులు, సిబ్బంది పై దుర్భాషలాడిన కనిగిరి సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల గురవయ్యపై అట్రాసిటీ కేసు నమోదు చేసి.. తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ గురువారం కనిగిరి పట్టణంలో పలు సంఘాల నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. పామూరు బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కె.సందీప్‌కుమార్‌కు, పోలీస్ స్టేషన్‌లోనూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ లేఅవుట్‌లలో హద్దురాళ్ల తొలగింపు

ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

విషయంలో తహశీల్దార్ పుల్లారావు, విఆర్వో మౌలాలి, పంచాయతీ కార్యదర్శి అరవిందలను గురవయ్య తిట్టటంతో పాటు బెదిరింపు చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్‌జివో సంఘ నాయకులు పిల్లి రమణారెడ్డి, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిసి కేశవరావు, ఎన్‌జివో నాయకులు, హజరత్‌అలీ, రహమత్, నాని, నాగమల్లేశ్వరరెడ్డి, కరుణాసాగర్, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఖాశీంవలి, ప్రసన్న, బషీరా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పెద్దపీట: కుందురు

ప్రజాశక్తి-మార్కాపురం

గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసినట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఇదే కార్యక్రమం లేకపోతే ఇంటింటికీ తిరిగే వాళ్లం కాదన్నారు. ఇంటింటికీ తిరగడంతో ఎవరు ఎలాంటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకోగలుగుతున్నామన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం నాటికి నూరు రోజులు పూర్తి చేసకుంది. ఈ సందర్భంగా అమ్మవారిశాల సెంటరులో కేక్ కట్ చేశారు. ఆ తరువాత 3,

మహిళతో మాట్లాడుతున్న కుందురు నాగార్జునరెడ్డి

4వ సచివాలయాల పరిధిలోని 6వ వార్డులో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి ఎలాంటి పథకం పోదన్నారు. స్థానికంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపుకార్డులు అందజేస్తున్న ఎస్ఐ కృష్ణపావని

ఆటోడ్రైవర్లకు గుర్తింపు కార్డులు అందజేత

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఆటో ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండలంలోని అన్ని ఆటోల డ్రైవర్లకు ఎస్ఐ కృష్ణ పావని గురువారం గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆటోలలో నేరాలు ఎక్కువైనా తరుణంలో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే త్వరగా గుర్తించేందుకు ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయని తెలియజేశారు.

సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గుంటూరి శ్రీనివాసరావు (54) గురువారం మృతి చెందారు. ఈయన గత మంగళవారం రాత్రి విధులు పూర్తి చేసుకొని డిప్యూటీ తహశీల్దార్ భూపతితో కలిసి పొదిలికి ఇంటికి వెళ్తున్న సమయంలో కొనకనమిట్ల అడ్డరోడ్డు-దొనకొండ అడ్డరోడ్డు మధ్యలో వారి వాహనానికి అడవి జంతువు అడ్డురావడంతో ఆయనతో పాటు శ్రీనివాసరావు కింద పడిపోయారు. ఈ ఘటనలో శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడటంతో మెరుగైన వైద్యచికిత్స కోసం ఇద్దరినీ గుంటూరుకు తరలించారు. గుంటూరు అమరావతి వైద్యశాలలో చికిత్స పొందుతూ శ్రీనివాసరావు గురువారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డిటి భూపతి ఎన్ఆర్ఐలో చికిత్స పొందుతున్నారు. మృతుడు శ్రీనివాసరావుకు భార్య భూలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాసరావు మరణవార్త తెలియడంతో తహశీల్దార్ ప్రసాదరావు, విఆర్ఒలు సంతాపం తెలిపారు.

ట్యాబులు పంపిణీ చేస్తున్న అరుణ

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు ఎనిమిదో తరగతి విద్యార్థులకు జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ ట్యాబులు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వి రాఘవరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిమట సుధాకర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని పెద్దారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి ఎ.చంద్రమౌళీశ్వర్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బరిగె నరసింహారావు, సర్పంచ్ బొజ్జా చెంచయ్య, పిసి.కమిటీ చైర్మన్ ఎదురు కష్ణారెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ గంగవరపు ఓబుల్‌రెడ్డి, వైసిపి గ్రామ కన్వీనర్ మూలె వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రేప్స్ స్వచ్ఛంద ఆధ్వర్యంలో గిరిజనులకు నిత్యావసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. శింగరాయకొండ మండలంలోని గిరిజన కాలనీలోని 700 కుటుంబాలకు 13 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. సంస్థ ప్రెసిడెంట్ గౌస్ లోక్యా ఆధ్వర్యంలో గిరిజనులకు అందించారు. కార్యక్రమంలో సభ్యులు మస్తాన్, జేమ్స్, ఆర్.వడివేలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి, పూర్ణచంద్రరావు

రాజేశ్వరి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొండపి

కందుకూరులో బుధవారం జరిగిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రమాదవశాత్తూ మరణించిన కొండపి మండలం, పెట్లూరు గ్రామానికి చెందిన ఈదుమూడి రాజేశ్వరి(40) కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు అందజేశారు. గురువారం నాడు పెట్లూరు గ్రామానికి వెళ్లి ఈదుమూడి రాజేశ్వరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి. రామయ్యచౌదరి, పెట్లూరు పంచాయితీ సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి, ఉపసర్పంచ్ మూలె రామారావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

బాధిత కుటుంబానికి 'ముత్తుముల' పరామర్శ

ప్రజాశక్తి-గిద్దలూరు

కందుకూరు రోడ్ షోలో బుధవారం నాడు జరిగిన ప్రమాదంలో మరణించిన కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెంకు చెందిన కాకుమాని నాగరాజు మృతదేహం వద్ద గిద్దలూరు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి గురువారం నివాళులర్పించారు. నాగరాజు దహన సంస్కార ఖర్చులకు (మట్టి ఖర్చులకు) గానూ పార్టీ ప్రకటించిన రూ.10 లక్షల రూపాయలలో ముందుగా తక్షణ సహాయంగా రూ.50 వేలు వారి కుటుంబసభ్యులకు అందజేశారు.

పంట కోత ప్రయోగాలే కీలకం

ప్రజాశక్తి-దొనకొండ

మన దేశం నుండి ఏవైనా ఆహార ధాన్యాలు ఎగుమతి లేదా దిగుమతి చేయాలన్నా వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖలు నిర్వహించే పంట ప్రయోగాలే కీలకపాత్ర పోషిస్తాయని ఏవో లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలో వ్యవసాయ సిబ్బంది చేపట్టిన వరి పంట కోత ప్రయోగాన్ని వ్యవసాయాధికారి ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మండలంలో వరి పంటలో 18 ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు విన్నీబాబు, బీమా ప్రతినిధి శంకర్, రైతులు ఉన్నారు.

'త్రోబాల్'లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వెలిగండ్ల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించిన ప్రకాశం జిల్లా అండర్-14 త్రోబాల్ క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు మండలంలోని ఇమ్మడిచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురుప్రసాద్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ముక్కు ప్రసాద్‌రెడ్డి, రాచకొండ మనోహర్, టి.వెంకటరమణలు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు టి.కృపాదరం, ఎ.భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వైఎస్ఆర్ పశు నష్టపరిహారం

నిధులు వెంటనే జమ చేయాలి

ఏపీ గొర్రెల పెంపకందారుల సంఘం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

వైఎస్ఆర్ పశు నష్టపరిహారం పెండింగ్ నిధులు వెంటనే జమ చేయాలని, టీకాలు సరఫరా చేయాలని ఏపీ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాచర్ల పశువైద్యశాలలో సంఘం మండల అధ్యక్షులు వేల్పుల సాయన్న అధ్యక్షతన ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి గొర్రెలకు టీకాలు సరఫరా చేయాలని, పశు నష్టపరిహారం పెండింగ్ నిధులను వెంటనే జమ చేయాలని, డాక్టరుపోస్టులు భర్తీ చేయాలని, పశుపోషకులకు 50శాతం రాయితీతో రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పశు వైద్య సహాయ అధికారికి వినతి పత్రం అందజేశారు.

అర్జీ ఇస్తున్న సంఘం నాయకులు

కార్యక్రమంలో ప్రజాసంఘాల జిల్లా నాయకులు టి. ఆవులయ్య, డి.థామస్, గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు బట్టు నారాయణ, సభ్యులు వి.చిన్నరాజయ్య, వి. రాజశేఖర్, దుగ్గాని శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు వాలంటీర్లే..

మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వానికి-ప్రజలకు వారధులు వలంటీర్లేనని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. కరోనా కాలంలో విశేష సేవలందించిన వలంటీర్లు జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలను అర్హత కలిగిన వారికి అందించడంలో కీలకంగా పనిచేస్తున్నారని కొనియాడారు. స్థానిక డ్వాక్రా బజారులో వార్డు వలంటీర్లు-సచివాలయ కన్వీనర్లతో సమీక్షా సమావేశం వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ తాను ఇప్పటివరకు నూరు రోజుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 31వేల గృహాలను సందర్శించినట్లు చెప్పారు. ఎక్కడా కూడా వలంటీర్లు సక్రమంగా సేవలు అందించలేదని ఫిర్యాదు రాలేదన్నారు. జగనన్న సైన్యం ఇలాగే పనిచేయాలన్నారు. అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించే వారు పాఠశాలలకు వెళ్లి చూడాలన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలోని పూల సుబ్బయ్య కాలనీలోని పాఠశాలకు రూ. 2.60 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలకు రూ.



మాట్లాడుతున్న మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

3.60 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనుల కోసం రూ. 1.60 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. రాయవరం సమీపంలో రూ. 475 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ విధమైన అభివృద్ధి గానీ... సంక్షేమ పథకాలు గానీ గతంలో ఎన్నడూ లేవన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైసిపి రాష్ట్ర నాయకులు పత్తి వెంగన్న తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డి.నాగూర్‌వలి, వైసిపి పట్టణ కార్యదర్శి బొగ్గరపు శేషగిరిరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చట్టసభల్లో స్థానం కోసం పోరాడదాం

ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యానాదయ్య

ప్రజాశక్తి-కనిగిరి

నాయిబ్రాహ్మణులకు చట్టసభల్లో స్థానం కోసం పోరాడదామని నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్దవటం యానాదయ్య పేర్కొన్నారు. కనిగిరి పట్టణంలో పట్టణ నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన త్యాగరాజస్వామి ఉత్సవాలలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్దవటం యానాదయ్య పాల్గొన్నారు. కళాకారులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని, దేవాలయాలల్లో ఖాళీగా ఉన్న నాయిబ్రాహ్మణులకు సంబందించిన పోస్టులను భర్తీ

ఉత్సవాలలో పాల్గొన్న సిద్దవటం యానాదయ్యతో నాయిబ్రాహ్మణులు

చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఎం.విజయలక్ష్మి, సుబ్బరాయుడు దంపతులు, ఏపి నాయీబ్రాహ్మణ సేవాసంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, యువజన నాయకులు గోనుగుంట వేణు, చీరాల కామాక్షి హాస్పటల్ ఎండీ డాక్టర్ తాడివలస దేవరాజు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు మార్కాపురంలోని బాక్సర్లు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కె.వంశీక్రిష్ణ 86 కెజి, పిక్కిలి రమేష్ 65 కెజిలలో బంగారు పతకాలు సాధించారు. ఇటీవల గుంటూరులో నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నల్ యూనివర్సిటీ బాక్సింగ్

ఎంపికైన బాక్సర్లు

యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్‌గా నియమితులయ్యారు. క్రీడాకారులను, కోచ్‌ను జిల్లా చీఫ్ కోచ్ జి.రాజరాజేశ్వరి, స్టెప్ సిఇఒ

ఛాంపియన్‌షిప్‌లో ఈ పతకాలు సాధించడంతో పాటు 2023 జనవరి 2 నుండి 10వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో రోతక్ జిల్లాలో మహర్షి దయానంద విశ్వవిద్యాలయంలో జరగనున్న ఆల్ ఇండియా

బాబూరావు, శ్రీకోడి రామ్మూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిన్నిక నాగేశ్వరరావు, కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు, గంగిశెట్టి కిరణ్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.సుబ్బారావు, ఉదయ్‌రాజ్, తామెన్ రాజు అభినందించారు.

భూముల రీసర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని మంగినపూడి పంచాయతీ పరిధిలో అనంతవరం గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే పనులను తహశీల్దార్ కాలే వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. 23 సర్వే నంబర్లలో 170 ఎకరాలకు సిబ్బంది చేపట్టిన సర్వే పనులపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ రీసర్వే వల్ల భూముల రికార్డుల్లో తప్పులను సరిచేస్తామని, రైతులు ఆందోళన చెందకుండా తమ వద్ద గల పట్టా పత్రాలను సిబ్బందికి చూపించి సహకరించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఆర్ఐ నాగార్జునరెడ్డి, వీఆర్ఓ గాలయ్య, సర్వేయర్ నాగసుధా ఉన్నారు.

పిచ్చి మొక్కలు తొలగింపు

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని పామూరుపల్లి గ్రామ సమీపంలో అమరావతి-కడప రాష్ట్రీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఇటీవల ఈ ప్రాంతంలో స్థానిక గ్రామస్తుడు రోడ్డు ప్రమాదంలో మతిచెందారు. మలుపుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలతో రోడ్డు కనిపించక ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని గుర్తించిన విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశి కుమార్ రెడ్డి టీం సభ్యులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో విలేజ్ ఫోర్స్ టీం సభ్యులు కష్ణకుమార్, పవన్, బాబు, చిన్ని, సామేలు పాల్గొన్నారు.

బుడ్డపల్లిలో భారీ కొండచిలువ

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని బుడ్డపల్లిలో గురువారం తొమ్మిది అడుగుల భారీ కొండచిలువ కలకలం రేపింది. కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అటవీ శాఖ స్నేక్ క్యాచర్ నిరంజన్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న స్నేక్ క్యాచర్ సంఘటనా స్థలానికి చేరుకొని చాకచక్యంగా కొండచిలువను పట్టుకోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టిన కొండచిలువను అడవిలో వదిలేశారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ ముక్కంటి

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని సీతానాగులవరంలో మార్కాపురం పట్టణానికి చెందిన తిప్పిరెడ్డి వెంకట్‌రెడ్డి బైక్ అదుపు తప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న తాడివారిపల్లి ఎస్ఐ ముక్కంటి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని మార్కాపురం జిల్లా వైద్యశాలకు బయలుదేరాడు. మార్గమధ్యంలో అంబులెన్స్ రావడంతో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

ప్రజాప్రతినిధులకు 'నూతన' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తర్లుపాడు

వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నాహనుమారెడ్డి, జడ్‌పిటిసి వెన్నా ఇందిరాలు తర్లుపాడు మండలంలోని పలు పంచాయతీలలో గల ప్రజాప్రతినిధుల ఇళ్లకు వెళ్లి కలసి దుశ్శాలువాలతో సన్మానించి, స్వీట్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రావి బాషాపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గాయం రామకష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెలుగొండారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్.అక్బర్‌అలీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి-మార్కాపురం

వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పింఛన్ల తొలగింపునకు ప్రభుత్వం ఉపక్రమించిందని, ఈ పద్ధతి సరైనది కాదని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావుతో పాటు మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి హితవు పలికారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం స్థానిక మున్సిపాలిటీలోని 22వ వార్డులో గురువారం జరిగింది. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ కార్యదరి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు పిహెచ్ ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను గురువారం నాడు మూగచింతల గ్రామ నాయకులు బచ్చల కోటేశ్వరరావు ద్వారా పంపిణీ చేశారు. మూగ చింతల యంపియుపిఎస్ స్కూల్‌లో చదువుతున్న 22 మంది విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు ..

సాంస్కృతిక పోటీలు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-రేపల్లె

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య తెలిపారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఎంసిఎ రేపల్లె వారి సౌజన్యంతో సాంస్కృతిక కార్యక్రమాలకు సబంధించిన కరప్రతాలు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో ఆవిర్భవించినట్లు తెలిపారు. అప్పటి నుంచి పేద విద్యార్థుల పక్షాన నిలబడి చదువుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల్లో సామాజిక

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతి సంవత్సరం సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఒత్తిడి, మానసిక ఒత్తిడిని తగ్గించడం, వారిలోని కళానైపుణ్యం వెలికి తీసేందుకు, వారు కళా రంగాల్లో రాణించడం కోసం ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్యాన్స్, వక్తృత్వం, ఏక పాత్రాభినయం, మిమిక్రీ, , పాటలు, గ్రూప్ సాంగ్, సోలో సాంగ్ విభాగాల్లో ప్రతిభ చూపిన మొదటి ముగ్గురికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 30లోపు స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం, లేదా 9346821130, 7569270728, 121111513 సెల్ నంబరల్లో సంప్రదించాలన్నారు. పట్టణంలోని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లదండ్రులు సహకరించి ఈ పోటీలను జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు కెవి.లక్ష్మణరావు, కార్యదర్శి సూర్య ప్రకాష్, నాయకులు హైమ శ్రీ, మాధురి, నేహ విద్యార్థులు పాల్గొన్నారు.

150 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆర్‌డిఎఫ్ (రెడ్ డ్రాప్ పౌండేషన్) 6వ వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో మున్సిపల్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మారంవెంకారెడ్డి

ఈ వైద్య శిబిరాన్ని మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ఆరేళ్లుగా ఆర్‌డిఎఫ్ సంస్థ రక్తదానం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు మాట్లాడుతూ ఆర్‌డిఎఫ్ సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైందన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చలువాది బదరీనారాయణ మాట్లాడుతూ ఆర్‌డిఎఫ్ వ్యవస్థాపకులు ఇస్తర్లశంకర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైద్యశిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎఫ్ వ్యవస్థాపకుడు ఇస్తర్లశంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవరావు, కౌన్సిలర్ పి. గంగయ్య, నాయకులు పేరం శ్రీను, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, రాజసులోచన, డి. సత్యం, మల్లికార్జున, బాషా, దోమల పుల్లయ్య, మాజేటి హనుమాన్ పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం – 2 రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులకు వేరుశనగ, వరి, మిరప, శనగ పంటల సాగుపై గురువారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు జల వనరుల

ప్రజాశక్తి- కొత్తపట్నం

కేంద్రం సమన్వయకర్త కె. అన్నపూర్ణ మాట్లాడుతూ రైతులు పంటలపై విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీంతో 50 నుంచి 60 శాతం వరకు సాగు ఖర్చులు పెరుగుతున్నట్లు తెలిపారు. దిగుబడి తగ్గి నాణ్యత లేని ఉత్పత్తులు వస్తాయని అన్నారు. భూమి ఆరోగ్యమే పంట ఆరోగ్యమని తెలిపారు. సేంద్రీయ జీవన ఎరువులను వినియోగించాలన్నారు. పచ్చిరొట్ట పైర్లను సాగు చేయాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త సిహెచ్. వరప్రసాద్ మాట్లాడుతూ వేరుశనగ, శనగ, మిరప పంటలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సహాయక సంచాలకులు జి.రమేష్ మాట్లాడుతూ రబీ సీజన్ పంటలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ ఆళ్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతులకు రైతు భరోసా కేంద్రం అందుబాటులో ఉందన్నారు. అందులో వ్యవసాయ సహాయకులు ఉంటారని రైతుకు ఎలాంటి సమస్య వచ్చినా వారి ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. రైతులు ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వినియోగించకుండా సహజ సిద్ధమైన ఎరువులను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఒ మోహన్ రెడ్డి, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

మృతుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

కందుకూరు దుర్ఘటన బాధాకరం

వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

నెల్లూరు జిల్లా కందుకూరు నియోజక వర్గంలో టిడిపి నారా చంద్రబాబు నాయుడు సభలో ప్రమాదవశాత్తు తొక్కిసలాట జరిగి 8 మంది మంది మతి చెందడం బాధాకరమని టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక కార్యాల యంలో మతుల చిత్ర పటాలకు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ కందుకూరు దుర్ఘటన బాధాకరంమని తెలిపారు. మతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. మతుల కుటుంబాలకు బాపట్ల టిడిపి తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్య్కరమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిని విమర్శించే అర్హాత వైసిపికి లేదు

- కార్యకర్తల్ని కోల్పోవటం బాధాకరం
- టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి కార్యకర్తల్ని కోల్పోవటం బాధాకరమని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. కందుకూరులో బుధవారం నిర్వహించిన చంద్రబాబు బహిరంగ సభలో చోటు చేసుకున్న దుర్ఘటనపై ఏలూరి గురువారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్ర బాబు బహిరంగ సభలో అపశతి చోటు చేసుకోవడం దురదష్ట కరమన్నారు. ఎనిమిది మంది కార్యకర్తలను కోల్పోవడం తీవ్ర దిగ్ర్భాంతికి గురి చేసిందన్నారు. మతుల కుటుంబాలకు ఏలూరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మతుల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు నామమాత్రంగా భద్రత కల్పించడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసకున్నట్లు ఏలూరి మండిపడ్డారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనపై ప్రభుత్వ పెద్దలు ఇష్టాను సారంగా మాట్లాడడం సరికాదన్నారు. చంద్రబాబును తెలుగుదేశం పార్టీని విమర్శించే అర్హాత వైసిపి ప్రభుత్వానికి లేదని ఆయన పేర్కొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-పర్చూరు

మండల పరిధిలోని ఎస్‌కెవిఎవిఎస్ హైస్కూల్ ఎస్‌సిసి విద్యార్థుల సేవలను అభినందిస్తూ పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవలు అందించడం తృప్తి ఉంటుందన్నారు. దేశానికి ఎస్‌సిసి విద్యార్థుల సేవలు ఎంతో అవసరమన్నారు. ఈ ర్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కొల్లా సుబ్బారావు, కోమటి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువైద్యశిబిరం

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలం పడమర కట్టకిందపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్డ వెంకటపల్లి గ్రామంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటసుబ్బయ్య, సిఎస్ పురం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్, స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధులు, సాధారణ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. 42 గొర్రెలకు నట్టల నివారణ మందు అందజేశారు.

పిఎంఇపిపై అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం(పిఎంఇపి)పథకం ఎంతో ఉపయోగకరమని ప్రధానమంత్రి ఉపాధి కల్పన రాష్ట్ర నోడల్ అధికారి వి.కోటి రెడ్డి తెలిపారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రధానమంత్రి ఉపాధి పథకంపై జిల్లాస్థాయిలో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనం గా ఏర్పాటు చేసి బాపట్ల జిల్లాలో సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాలు, వివిధ రకాల పరిశ్రమలు, ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు, ప్రాజెక్టు రిపోర్టు రూపకల్పన రూప కల్పన, ఆన్ లైన్ అప్లికేషన్ దరఖాస్తు చేసే విధానంపై అవగాహన కల్పించారు. తయారీ రంగ కార్య కలాపాలకు రూ.50 లక్షలు , సేవా రంగ విభాగానికి రూ.20 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణ మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం ప్రభుత్వ సబ్సిడీ, లబ్ధిదారుని వాటా 5శాతం నుంచి 10శాతం ఉంటుందన్నారు. నూతన మైక్రో యూనిట్లకు మాత్రమే ఆర్థిక సహాయం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డియర్ పీడీ అర్జునరావు, ఎల్‌డిఎం కష్ణ నాయక్, సూరిబాబు, రమేష్, లక్ష్మణ చారి, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

వెంకట నరసయ్యకు నివాళి

పామూరు : పామూరు పాతచెరువు ఆయకట్టు చైర్మన్ పాలపర్తి వెంకట నరసయ్య(86) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, పలువురు నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించినవారిలో టిడిపి నాయకులు అనిల్‌బాబు, హరిబాబు, ఓబులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు బత్తుల నాగేశ్వరరావు, కె.పుల్లయ్య, సిపిఐ నాయకులు మస్తాన్‌రావు, కుటుంబసభ్యులు పాలపర్తి రమణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

పిడిఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి బాబురెడ్డి డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. కొత్తపట్నం మండలంలో గురువారం పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. బాబురెడ్డి విస్తృతంగా పర్యటించారు. పాఠశాలలు, కళాశాలలు కెజిబివిలను సందర్శించిన బాబురెడ్డి కొత్తపట్నం మండల శాఖ బాధ్యులు ఉపాధ్యాయుల్ని కలిశారు. ఉద్యమ అభ్యర్థులైన పి.బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వర రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జనవరి ఒకటో తేదీ నాటికి జీతాలు చెల్లించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న కొత్త డిఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయకుండా వెనకడుగేస్తోందన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు జిపిఎస్ పేరుతో మరో కొత్త పథకానికి తెరతీసిందన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేయడానికి ఆయా ప్రభుత్వాలు సిద్ధపడ్డాయన్నారు. నెల రోజుల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తమ హామీని నిలబెట్టుకొని సిపిఎస్ రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బదిలీలు, రేషనలైజేషన్ పేరుతో రోజుకొక ఉత్తర్వులు ఇచ్చి ఉపాధ్యాయులను గందరగోళంలో పడేశారన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేకంగా చర్చలు జరిపి అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రమోషన్ ఇచ్చిన వాళ్ళందరికీ పోస్టింగ్స్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.చిన్నస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్‌వి కొండారెడ్డి, జిల్లా కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ఎం. సుధాకర్, ప్రధాన కార్యదర్శి కె.హనుమంతరావు, సీనియర్ నాయకులు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘురాం

శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలి

ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రఘురాం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు నగర కార్యదర్శి హేమంత్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిరఘురాం మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని తెలిపారు. కుల, మత, ప్రాంతీయ, విచ్ఛిన్నకర అంశాల వైపు పోకుండా శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలని కోరారు. ఎస్ఎఫ్ఐ అందరికీ విద్య అందరికీ ఉపాధి అనే లక్ష్యం కోసం పనిచేస్తుందని తెలిపారు.నేడు విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అధ్యక్షులు శశాంక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు

1న జీతాలు, పెన్షన్లు ఇవ్వాలి

ప్రభుత్వ పెన్షనర్ల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం స్థానిక పులి వెంకటరెడ్డి కాలనీలోని సంఘ భవనంలో గురువారం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు అంకి రెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంచర్ల సుబ్బారావు జమా ఖర్చుల నివేదికను కోశాధికారి కరిముల్లా ఖాన్ సభకు వివరించారు. ముఖ్య అతిథిగా డి.వెంకటేశ్వర్లు, సంఘ రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి.ప్రభుదాస్, జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు ఏ.జగన్నాథరావు, ఏటిఒ కె.రాజకుమార్, ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శరత్ బాబు, ఆర్‌సి హెచ్ కృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి 300 మంది పెన్షనర్స్ హాజరయ్యారు.

'గడపగడపకూ' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

పేద కుటుంబాలకు భరోసా: అన్నా

ప్రజాశక్తి-గిద్దలూరు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడి కుటుంబానికి భరోసాగా ఉంటూ ప్రతి గడపకూ సంతోషాన్ని అందజేస్తున్నారని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం నగర పంచాయతీలోని నంద్యాల రోడ్డు సచివాలయం పరిధిలోని 15 వార్డులో నిర్వహించిన 87 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇంటింటికీ తిరిగారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు బంగారు శీనయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 60 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2.45 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్రంలో 50,750 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే వేల సంఖ్యలో ఏపిపిఎస్సీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే అది నేటికీ అమలు కాలేదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కి ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించలేని స్థితిలోకి ప్రభుత్వం వెళ్లిపోవడం దురదృష్టకరమన్నారు. ఆర్థిక అస్తవ్యస్త విధానాల వల్ల అనధికార ఆర్థిక ఎమర్జెన్సీ రాష్ట్రంలో అమలవుతుందన్నారు. పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్‌లలో సీపీఎస్ రద్దు చేసినా ఈ ప్రభుత్వం సాధ్యం కాదని చెప్పడం గర్హనీయమన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ సమస్యల కొరకు నిరుద్యోగ పరిష్కారానికి పోరాడతానని చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని కోరారు. సమావేశంలో యూటిఎఫ్ నాయకులు శ్యాంరాజు, నాగయ్య, రవి, శ్రీను, మస్తాన్‌రావు, బాబుల్‌నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి సురేష్

కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపిలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో వైసిపి మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారికి ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి విజయభాస్కర్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసిపి అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, వైసిపి యువనేత ఆదిమూలపు విశాల్, నాయకులు ఎన్‌వి రమేష్, ఐవి సుబ్బారావు, ఎస్ విజయకుమార్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అడిపి కరుణాకర్ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. గురువారం యర్రగొండపాలెంలోని సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జార్జి విద్యాసంస్థల డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి కిరణ్ గౌడ్, జడ్పిటిసి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటి చైర్మన్ వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఒబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

7, 8 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలు జనవరి 7, 8 తేదీల్లో మార్కాపురం పట్టణంలో జరగనున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ తెలి పారు. గురువారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద, సామాన్యులకు ప్రభుత్వ ఉచిత విద్యను దూరం చేసేవిధంగా జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నాయన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా ప్రైవేటు విద్యకు పెద్ద పీట వేసి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. జిల్లా మహాసభల్లో విద్యారంగంలో వస్తున్న మార్పులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. మహాసభలు విజయవంతం చేసేందుకు మేధావులు, విద్యావేత్తలు ఆర్థిక, హార్దిక సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వి వీరారెడ్డి. యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఒ.గాలయ్య, ఎ.ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బి.రంగనాథ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, బ్రహ్మచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: ప్రజాశక్తి-2023 క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆవిష్క రించారు. గురువారం యర్రగొండ పాలెంలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జార్జి విద్యాసంస్థల డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, ప్రజాశక్తి విలేకరి షేక్ వలిసాహెబ్, వైసిపి పుల్లలచెరువు కన్వీనర్ వెంకట సుబ్బారెడ్డి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఒంగోలు సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కరుణాకర్, సర్పంచ్ బాలు నాయక్, సుందర్‌కుమార్, కోటిరెడ్డి పాల్గొన్నారు.